20ఏండ్లలో చేయని అభివృద్ధి ఐదేండ్లలో చేశా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్
- ముఠా గోపాల్‌కు మద్దతు తెలిపిన ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో పాల్గొని మాట్లాడుతన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్ 4 : 20 ఏండ్లుగా ఎవ్వరూ విధంగా గడిచిన ఐదు సంవత్సరాలల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌కు మద్దతుగా ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఐదు సంవ్సరాలలో రెండున్నర సంవత్సరాలు కరోనా ప్రభావం ఉన్నప్పటికీ అభివృద్ధిని కొనసాగించాగమని వివరించారు. కరోనాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక వైపు ప్రజలకు సేవలు అందిస్తూనే నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి సారించడం జరిగిందన్నారు. నూతన రోడ్లు, మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్లు వేయ్యించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు బీఆర్ఎస్ గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం ఖాయం అన్నారు. రాష్ట్ర చలనచిత్ర టీవీ థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం యధావిధిగా కొనసాగలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నారై బీఆర్ఎస్ యూకే(లండన్) శాఖ అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి మాట్లాడుతూ.. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త పనిచేసిన ప్రతి పక్ష పార్టీలకు వణుకు పుట్టించాలన్నారు. ఈ సమావేశంలో యువజన విభాగం నాయుకడు ముఠా జయసింహ, ఎన్నారై బీఆర్ఎస్ ఇండియా కో ఆర్డినేటర్‌స వల్లలా శ్రీనివాస్ యాదవ్, ఎన్నారై బీఆర్ఎస్ యూకే (లండన్) ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, మల్లేశ్, పప్పు, ప్రవీణ్, సుభాష్, ఆకాశ్, గాంధీనగర్, కవాడిగూడ, బోలక్‌పూర్ డివిజన్‌ల అధ్యక్షులు రాకేశ్‌కుమార్, శ్యామ్ యాదవ్, వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌కు సన్మానిస్తున్న ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్‌కూర్మాచలం

ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయి..

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు ఎంతో దోహద పడుతాయని ముషీరాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి. శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులతో ముషీరాబాద్ ఎన్నికల ఇన్‌చార్జులు ఎమ్మెల్సీ ప్రభాకర్, కన్నయాదవ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం చర్చించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ నాయకులు రేషం మల్లేశ్, కిట్టు, నేత శ్రీనివాస్, కాల్వ గోపి, భిక్షపతి యాదవ్, సిరిగిరి శ్యామ్, రాములు, రమేశ్, అజయ్ ము దిరాజ్, బాలరాజ్‌గౌడ్, సదనాంద్, సిరిగి కిరణ్‌కుమార్, బాలయ్య, , బొమ్మిడి వీరాస్వామి , రోహిత్‌కుమా ర్, సతీశ్, బాలు, కుమార్ నాయక్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జులు ఎమ్మెల్సీ ప్రభాకర్, ఎక్కాల కన్నా యాదవ్‌లను సన్మానిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

రెండోరోజు ఒకటే నామినేషన్ దాఖలు

నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి ముత్యాల రాజేశ్

కవాడిగూడ, నవంబర్ 4:అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా శనివారం ముషీరాబాద్‌లో రెండోరోజు ఒకటే నామినేషన్ దాఖలు అయ్యిందని ముషీరాబాద్ రిటర్నింగ్ అధికారి వి. లక్ష్మీనారాయణ తెలిపారు. ధర్మ సమాజ్‌పార్టీ ముషీరాబాద్ నియోజక వర్గం అభ్యర్థి ముత్యాల రాజేశ్ తన నామినేషన్‌ను దాఖలు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఎన్నికల కార్యాలయం వద్ద బందోబస్తు

ముషీరాబాద్ ఎన్నికల కార్యాలయం(తాసీల్దార్) వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

కవాడిగూడ, నవంబర్ 4: ముషీరాబాద్ ఎన్నికల కార్యాలయం(తాసీల్దార్) వద్ద నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యాలయం చుట్టు పక్కల వంద మీటర్ల మేర భారీ కేడ్లను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల ముషీరాబాద్ నోడల్ అధికారి, చిక్కడపల్లి ఏసీపీ ఎ. యాదగిరి పర్యవేక్షణలో దోమలగూడ డిటెక్టీవ్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, ఎస్ఐ కే శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పోలీసు బలగాలు కార్యాలయం లోపల, అవతల భాగంలో ఎన్నికల నియమావళి ప్రకారం తనిఖీలు నిర్వహించి లోనికి అనుమతిస్తున్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థితో పాటు ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులను లోనికి అనుమతించి పంపిస్తున్నారు.

అడిక్‌మెట్ అభివృద్ధి బీఆర్ఎస్ ఘనతే..

అడిక్‌మెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాధవ్, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు

ముషీరాబాద్, నవంబర్ 4: త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, ఎవరెన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా జనం మధ్య ఉండే నేతకే ప్రజలు పట్టం కడతారని అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు కొండపల్లి మాధవ్, మల్లికార్జున్‌రెడ్డి, శ్యామ్‌సుందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వారు అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ తరపున ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు. పోలింగ్ బూత్ నంబర్ 247, 258 పరిధిలో ఓటర్లను కలుస్తూ ఓటరు నంబర్ పరిశీలన, ప్రత్యేక యాప్‌లో నమోదు కార్యక్రామన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తమ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ అడిక్‌మెట్ డివిజన్‌లో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టారని, మూడు దశాబ్దాలుగా పరిష్కారం నోచుకోని లలితానగర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఘనత తమదేన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంఎల్ శ్రీధర్, సాయి ప్రసన్న, పరస శ్రీధర్ శర్మ, అంజద్, వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఠా గోపాల్‌కు మద్దతుగా ప్రచారం

చిక్కడపల్లి/కవాడిగూడ, నవంబర్4 : గాంధీనగర్‌లో డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం కొనసాగుతుంది. బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.భాస్కర్, మదన్‌యాదవ్, సురేశ్, భాస్కర్‌రెడ్డి, పాండునాయక్, సుద్దు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

బంపర్ మెజారిటీతో గెలిపించాలి..

ముషీరాబాద్‌లో బీఆర్ఎస్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు రవీంద్ర కోక బస్తీవాసులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కార్యక్రమంలో భాగంగా శనివారం భోలక్‌పూర్ డివిజన్ మహాత్మానగర్‌లో ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, గడ్డం ప్రవీణ్, కొమ్ము రాజేశ్, చంద్రకాంత్, కిరణ్, సిద్దు, మల్లేశ్ తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.